# డాలస్‌లో మహాత్ముడి భారీ విగ్రహం..

12-08-2016 20:19:53




అమెరికాలోని డాలస్ నగరంలో రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహం ఇప్పుడు ప్రముఖ పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతోంది. ప్రతినిత్యం వేలాది మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తూ మహాత్ముడికి నివాళులు అర్పిస్తున్నారు. గతంలో థామస్ జపర్సన్ పార్క్‌గా పిలువబడే ఈ ప్రదేశాన్ని మహాత్మాగాంధీ విగ్రహం ప్రతిష్ఠించిన అనంతరం గాంధీ పార్క్ గా వాడుకలోకి వచ్చింది. డాలస్‌లోని ఇర్వింగ్ ప్రాంతంలో 2014వ సంవత్సరంలో అక్టోబర్ 2న దాదాపు ఒక ఎకరం విశాలప్రదేశంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. డాలస్‌లో నివసిస్తున్న ప్రముఖ ప్రవాసాంధ్రుడు కృష్ణాజిల్లా గన్నవరానికి చెందిన డా.తోటకూర ప్రసాద్ ఈ విగ్రహం ఏర్పాటుకు నాయకత్వం వహించారు. డా. ప్రసాద్ అద్యక్షతన మహాత్మాగాంధీ విగ్రహప్రతిష్టా కమిటి ఏర్పాటు చేసారు. ఈ కమిటికి తెలుగువారి కలవాల రావు కార్యదర్శిగా ఉన్నారు.

కేవలం ఆరునెలల్లోనే రూ.8 లక్షల డాలర్ల విరాళాలు సేకరించి ఈ విగ్రహాన్ని నెలకొల్పారు. హనుమాన్ జంక్షన్‌కు చెందిన ప్రముఖ శిల్పి ప్రసాద్ ఈవిగ్రహాన్ని తయారు చేశారు. ప్రత్యేకత ఏంటంటే.. విగ్రహం చుట్టూ గాంధీ సూక్తులతో ఆకర్షణీయమైన గ్రానైట్ శిలా ఫలకాలు అమర్చారు. రాత్రి సమయంలో ఈ ప్రాంతం ఆకర్షణీయంగా కనిపించడానికి పెద్ద ఎత్తున ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేసి మిరుమిట్లుగొలిపేలా చేశారు.

## తెలుగువారి చిరునామాగా గాంధీ పార్క్

డాలస్ ఇర్వింగ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ గాంధీ పార్క్ చుట్టూ ఉన్న నివాస భవన సముదాయంలో దాదాపు రెండు వేల తెలుగు కుటుంబాలు నివాసముంటున్నాయి. సాయంత్రం అవగానే తెలుగువారందరూ ఈ పార్క్‌కు పెద్ద ఎత్తున చేరుకొని సేదదీరుతుంటారు. ఇక్కడ నివాసముంటున్న వారి కుటుంబీకులు, బంధువులు అమెరికా వెళ్ళినప్పుడు ఈ ప్రదేశాన్ని తప్పక వీక్షిస్తారు. ఈ పార్క్ మధ్యలో ఒక కొలను కూడా ఏర్పాటు చేసారు. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పరికరాలను అక్కడ ఏర్పాటు చేసారు. ఈ పార్క్ చుట్టూ 'సరిగమ', 'జల్సా', 'భావార్చి', 'గోదావరి', 'మిర్చి' తదితర తెలుగు పేర్లతో దాదాపు ఇరవై తెలుగు రెస్టారెంట్‌లు ఉన్నాయి. ఉదయం ఐదు గంటల నుంచే రాత్రి పది గంటల దాకా మహాత్మా గాంధీ పార్క్ పర్యాటకులతో కళకళలాడుతుంది. భారతదేశంతో పాటు ఇతర దేశాల నుండి అమెరికా వెళ్ళే పర్యాటకులు డాలస్‌లోని మహాత్మాగాంధీ పార్క్ ను

ప్రముఖ పర్యాటక ప్రాంతంగా చూడదగిన ప్రదేశంగా రూపుదిద్దుకుంది.